302721

SIMU TANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd N. No. 506 FOUNDER DESOPARAKA K. NAGESWARA RAO సంపుటం 54. నంచిక 70

విజయవాడ, శనివారం 10.6.1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు: 12 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త కథలతో, వ్యంగ్య చిత్రాలతో,
తాజా సినీ వార్తలతో వెలువడుతున్నది.
! రవివారం తప్పక చదువుచున్నారా?

యూనికెమ్
ఔషధముల యందలి నమ్మకమైన పేరు
UNICHEM
QUALITY RELIABILITY
యూనికెమ్ లేబరేటరీస్ లిమిటెడ్
బొంబాయి మజియాబాద్.

పశ్చిమాసియాలో అరబ్, ఇజ్రేలీ సైన్యాలమధ్య పోరాటం సమాప్తి

యుద్ధవిరమణకు ఈజిప్టుతో పాటుగా సిరియా ఆమోదం: మండలిలో థాంట్ ప్రకటన

సైన్యాల ఉపసంహార సమస్యపై మండలిలో అమెరికా, రష్యాల పరస్పర విరుద్ధతీర్మానాలు

ఐక్యరాజ్యసమితి, జూన్ 9:

పశ్చిమాసియా యుద్ధ రంగాలలో చాలా చోట్ల నేడు పోరాటం విరమించబడింది. సూయజ్ కాల్వ తీరంపై ఇజ్రేల్ సైన్యాలు ఆధిపత్యం సంపాదించాయి.

గ్రీన్విచ్ కాలమానం ప్రకారం నేటి ఉదయం తొమ్మిది గంటల వరకు కాల్పుల విరమణను ఒక్కసారి మాత్రమే ఉల్లంఘించినట్లు తెలియవచ్చింది మరి ఏ రంగంలోను కాల్పులు జరిగిన సంఘటనలు తెలియరాలేదు.

పశ్చిమాసియాలో పోరాట విరమణకు ఐక్య అరబ్ రిపబ్లిక్, సిరియాలు తమ ఆమోదాన్ని తెలుపుతూ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు సందేశాలు పంపాయి. ఈ విషయం ఉథాంట్ మండలిలో ప్రకటించారు.

ఇజేల్ సైన్యం అమెరికా ప్రశంస

వాషింగ్టన్, జూన్ 9: పశ్చిమాసియా యుద్ధంలో అమోఘవిధంగా విజయాలు సాధించినందుకు ఇజ్రేల్ సైనిక దళాలను అమెరికా రక్షణశాఖ అధికారులు నిన్న ప్రశంసించారు.

ఇజ్రేల్ సైనికులకు ఉన్నత క్రమశిక్షణతో కూడుకున్నవి, ఉన్నత శిక్షణ పొందినవి, సమర్థ సైన్య నాయకత్వంతో కూడుకున్నవని వారు అభివర్ణించారు.

అటువంటి చిన్నదేశం ఆరుగురు 80 వేలుమంది రెగ్యులర్ సైనిక దళాలను, మరి 120 వేలమంది రిజర్వుదళాలను సమీకరించడంద్వారా కొద్దిరోజుల వ్యవధిలో సైనిక శక్తిని విస్తరించడం అద్భుత విజయమని ఈ అధికారులు పేర్కొన్నారు.

25 లక్షల జనాభాగల ఇజ్రేల్, ఆరుకోట్ల జనాభాతోకూడిన దేశాల సమిష్టి దళాలను సమర్థంగా ఎదుర్కొన్నదేనని అత్యంత ప్రశంసనీయమని, అద్భుతమని వీరు వ్యాఖ్యానించారు.

మూయజా కాల్వకు తూర్పుగా ఉన్న ఇజ్రేల్ సైనికదళంపై ఈ వెన్నుపై సైనికులు దాడి చేశారని, కాని ఈ దాడిని త్రిప్పికొట్టడం జరిగిందని ఇజ్రేల్ ప్రకటించింది.

మరెక్కడా కాల్పులు జరిగినట్లు వార్తలు రాలేదు.

ఇజ్రేల్ దక్షిణ మండలం కమాండర్ వేటి ఉదయం తమ సైన్యాధిపతికి పశ్చిమాసియా సంపూర్ణంగా క్రిందివిధంగా తెలియజేశారు:

"మన సైన్యాలు సూయజ్ కాల్వ తీరంపై ఉన్నాయి. మొత్తము సినాయ్ ద్వీపకల్పం మనదే

పోరాటవిరమణ గురించి మంత్రి ప్రధాన ఆరబ్ రాజ్యమైన ఇరాకుమంచి ఎట్టి వర్తమానం రాలేదు. కానిఇరాకుసైన్యాలు జోర్డాన్ సరిహద్దులలో ఉన్నాయి. తాము పోరువిరమణ తీర్మానానికి అంగీకరించినందున ఇరాకు దేశం సరిహద్దులో ఉన్న ఇరాకు సైన్యములుకూడా కాల్పుల విరమణను పాటిస్తున్నవని జోర్డాన్ రాజ హుస్సేన్ పత్రికలవారితో చెప్పారు.

అమెరికా, సోవియెట్ యూనియన్ కోరికపై భద్రతామండలి నిన్న అత్యవసర సమావేశం జరిపింది.

ఈజిప్టు భూభాగంనుంచి ఇజ్రేల్ పైకి ఎగిసిన పోరాట విరమణకు అంగీకరించకోవని ఈజిప్టు ప్రతినిధి ఈ సమావేశంలో ప్రకటించడానికి ఇదివరకే తన పేరును ఉన్నవారుల జాబితాలో చేర్చారు. కాని కైరోనుంచి వర్తమానం వచ్చిన వెంటనే ఆ జాబితానుంచి తన పేరును తొలగించుకున్నారు.

ఇజ్రేల్ గుడుకి పోరాటాన్ని నిలిపివేస్తే, తాము కూడా పోరాటాన్ని విరమించగలమని ఈజిప్టు పంపిన వర్తమానాన్ని మండలి సమావేశంలో ప్రకటించవలసినదిగా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను ఈజిప్టు ప్రతినిధి కోరారు.

ఇజ్రేల్ విదేశాంగమంత్రి అబ్బాఎబన్, ఈజిప్టు ప్రతిపాదనను అంగీకరిస్తూ ఇజ్రేల్ పోరాటవిరమణను సమ్మతిస్తుందని, కాని సిరియా, ఇరాకు, ఇతర అరబ్‌దేశాలు ఇందు అంగీకరించలేదని అన్నారు.

ఇతర అరబ్‌దేశాలుకూడా పోరాటవిరమణకు అంగీకరించేవరకు (సిరియాయుద్ధవిరమణ చేస్తానని ప్రకటించింది.) తమ సైన్యాలు ముందుకు సాగుతూనే ఉంటాయంగో, లేక వాటికోసం ఈ మాట చెప్పాలో వెంటనే స్పష్టం కాలేదు.

ఈజిప్టు ప్రకటన తోటి అరబ్‌లకే ఆశ్చర్యాన్ని కలిగించింది. మండలి ఇదివరకే సమావేశంలో ఆమోదం అవుతుందనగా ఈ విషయం రష్యా, భారతులకు తెలిసింది. యుద్ధరంగంలో తాజా పరిస్థితినిబట్టి గాని, లేదా మాస్కో—కైరోల మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగాని ఈజిప్టు పైపస్థితి యానిక వచ్చి ఉంటుందని కొందరు, ఇతర కారణాలేవైనా ఉండవచ్చునని మరికొందరు భావిస్తున్నారు. కాని అసలు కారణాలేవో స్పష్టంగా తెలియరాలేదు.

ఏది ఏమైనా రాజకీయ, దౌత్యరంగాలలో గట్టిగా బలపరచగలనని రష్యా హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

అనేక దేశాలవారు పశ్చిమాసియాలో మన్నికైన శాంతిని నెలకొల్పుతుందనగా, అరబ్‌లపై ఇజ్రేల్ చేసిన దాడి తీరు, అరబ్బులు గట్టి దెబ్బతినినప్పుడు ఆ ప్రాంతంలో మన్నికైన శాంతి ఇక్కడ లభ్యమవుతుందని దౌత్య పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఉథాంట్ ప్రకటన

ఇజ్రేల్‌కూడా ఆమోదించిన పద్దెంలో పోరాటవిరమణకు తామంగీకరిస్తామని ఈజిప్టు పంపిన వర్తమానాన్ని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ మండలి సమావేశంలో చదివారు.

ఎటువంటి పద్దెం గనుక యుద్ధాన్ని విరమిస్తే, తామునూడా విరమిస్తామని ఇజ్రేల్ ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.

పశ్చిమాసియాలో సంపూర్ణశాంతి ఏర్పడేందుకై స్థైర్యకరమైన చర్యలపై పరిశీలించేందుకు భద్రతామండలి, ఈజిప్టు వర్తమానం చేరడానికి కొద్ది నిముషాలకు ముందే అత్యవసరంగా సమావేశమైంది.

యుద్ధాన్ని విరమింపజేసే విషయమై అమెరికా, రష్యాలు ప్రతిపాదించిన రెండు తీర్మానాలు ముందరి ముందున్నవి.

పోరాటవిరమణకు అంగీకరించిన అరబ్ దేశాలలో ఈజిప్టు రెండవది. జోర్డాన్ మొన్న రాత్రి ప్రథమంగా పోరాటవిరమణ తీర్మానాన్ని అంగీకరిస్తూ ప్రకటించింది.

ఇజ్రేల్‌కు ప్రధాన ప్రత్యర్థి అయిన ఈజిప్టు పోరువిరమణకు అంగీకరించడంతో గత రెండు వారాలు ఉధృతం ప్రారంభమైన యుద్ధం ఇక అంతం కానున్నదని భావించబడుతోంది.

ఈజిప్టు పంపిన వర్తమానాన్ని ఉథాంట్ ప్రకటిస్తున్న సమయంలో ఈజిప్టుదౌత్య ప్రధాన (ప్రతినిధి శ్రీ మొహమ్మద్‌అవాద్ ఎల్—కోనీ, ఇతర అరబ్‌దేశాల ప్రతినిధుల మధ్య అచేతనుడై కూర్చుని ఉండటం కనిపించింది.

ఈ ప్రకటన చదవడం పూర్తి కాగానే సోవియట్ ప్రతినిధి డాక్టర్ నికోలయ్ పెదరెంకో వెంటనే లేచి ఇజ్రేల్ దురాక్రమణ చేసింది, సమితిని మోసగించింది, సమితి ప్రణాళికను ఉల్లంఘించింది అని తీవ్రంగా విమర్శించాలు.

ఇజ్రేల్ దురాక్రమణ చేసినందుకు దానిని గట్టిగా శిక్షించాలని ఆయన చెప్పారు.

ఈజిప్టు వర్తమానం ప్రకటించబడేందుకుముందు అమెరికా, రష్యాల తీర్మానాలు సమావేశంముందు వున్నవి.

"భద్రతామండలి ఇజ్రేల్ దురాక్రమణ చర్యలను ఖండిస్తున్నది. తన పొరుగున గల అరబ్ దేశాలపై స్థైనిక చర్యలను వెంటనే నిలిపివేయాలని కోరుతున్నది" అని రష్యా తీర్మానంలో పేర్కొనబడింది. ఇజ్రేల్ తన సైన్యాలను కూడా అరబ్ దేశాలనుంచి తొలగించి, యుద్ధవిరమణరేఖ వెనుకకు ఉపసంహరించాలని రష్యా తన తీర్మానంలో కోరింది.

ఇజ్రేల్ స్థైనికదళాలను ఉపసంహరించి జీయడం, దురాక్రమణద్వారా పొందిన ఫలితాలు

మిగతా 2 వ పేజీలో

రాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ యీ నెల 6న వారణాసిలో ఆచార్య వినోబా భావేతో సంభాషించారు

సిరియాపై ఇజ్రేల్ దాడి

టెల్‌అవీవ్, జూన్ 9: ఇజ్రేల్ [illegible] ట్యాంకులు, శతఘ్నులతో [illegible] యం దాడిచేసిందని సిరియా రక్షణమంత్రి [illegible] ఇ నేడిక్కడ ప్రకటించింది.

సిరియా అకాశపరిధిలో అనేకవిమానాలు [illegible] ఏంచాయని, లక్ష్యస్థానాలపై బాంబు [illegible] పడిందాయని జోర్డాన్ రేడియో [illegible] పసారమైన రక్షణశాఖ ప్రకటనలో పేర్కొన్నారు.

సిరియా విమానాలు శత్రువిమానాలపై [illegible] ల్పులు జరిపినవి. ఒక మిలేజి విమానాన్ని [illegible] శ్రి వేసినవి. శత్రుదళాలపై సిరియా [illegible] సేనలు భారీగా దెబ్బతీస్తున్నాయి. అనికూడా ప్రకటనలో పేర్కొన్నారు.

స్థానిక కాలమానం ప్రకా[illegible] 9 గంటల 15 నిమిషాలకు [illegible] సం ప్రకారం 11.45 గం[illegible] మైనట్లు పేర్కొన్నారు.

కాల్పుల విరమణను [illegible] జరుపుతున్నప్పటికీ ఇజ్రేల్ జరుపుతున్నట్లు రక్షణశాఖ [illegible]

సూయజ్ ఒడ్డున ఇజ్రేల్ సేనలు

ఈజిప్టు దళాల తిరోగమనం: సినాయ్ యావత్తు తమ వశమైందని ఇజ్రేల్ ప్రకటన

టెల్‌అవీవ్, జూన్ 9:

ఇజ్రేలీ దళాలు సూయజ్ కాలువ తీరాలకు చేరుకున్నవని ఇక్కడ ప్రకటించారు.

ఈజిప్టు సేనలు సూయజ్ కాలువ పశ్చిమ ఒడ్డుకు పూర్తిగా ఉపసంహరించుకున్నారని కైరో అధిష్ఠానవర్గం నేడు రేడియో ప్రసారంలో వెల్లడించింది.

నేటి ఉదయం ఈజిప్టు పదాతి దళం, ట్యాంకు దళం సూయజ్ కాల్వగుండా పారిపోడానికి ప్రయత్నం చేసినప్పుడు ఇస్మాలియాకు తూర్పున పోరాటం జరిగిందని ఇజ్రేల్ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

సూయజ్‌ను తమ సైన్యాలు చేరుకొనడంలో సినాయ్ ద్వీపకల్పం యావత్తు తమ ఆధీనంలోకి వచ్చిందని ఇజ్రేల్ సైన్యాధికారి ప్రకటించారు.

పశ్చిమ తీరంలో ఆలస్యంగా వర్షాలు

బొంబాయి, జూన్ 8: అరేబియా సముద్రంలో గత వారంరోజులనా ఋతుపవనాలు వీచనందున, ఉత్తర, పశ్చిమ భారతదేశంలో వర్షాలు రావటం ఆలస్యం కావచ్చునని అమెరికా పరిశోధకవాక్ వోషియన్ గ్రూపులోని శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు.

శాస్త్రీయ పరిశోధనా కార్యక్రమంలో ఒకవారం ప్రపంచ పర్యటన నామిస్తూ నేడు బొంబాయి చేరుకున్నది.

సముద్రంలోని గాలిలో తేమచాలా తక్కువగా ఉన్నట్లు తాముకనుగొన్నామని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. అందువేత వర్షాలు ఎప్పుడు పడగలో తాము చెప్పజాలమని గూడ వారు పేర్కొన్నారు.

అరేబియా సముద్రంలో యీ పరిశోధన వారం 10 రోజులు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. జూన్ 11నుండి 13వరకు యీ వారం పరిశోధనల్లో నలుగురు భారతీయులు గూడ పాల్గొంటారు.

అమెరికా, బ్రిటన్ దౌత్య సంబంధాలు రద్దు

ఇరాక్ నిర్ణయం

టోక్యో, జూన్ 9—అమెరికా బ్రిటన్ రాయబార్లను ఉపసంహరించవలసిందిగా ఇరాకు ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్టు రేడియో బగ్దాద్ ప్రకటించింది. పైన పేర్కొన్న దేశాలకు చెందిన దౌత్య కార్యాలయాలు సాంస్కృతిక సంస్థలను మూసివేయవలసిందిగా ఇరాకు ఉత్తర్వు చేసింది.

అరబ్‌లపై ఇజ్రయేల్ జరిపిన దురాక్రమణను అరబ్ దేశాలు పెద్ద ఎత్తున ఖండించినప్పటికీ అరబ్ దేశాలతో దౌత్య సంబంధాలను ఇరాకు తెగతెంచుకుంది.

భారత సైనికుల తరలింపు సమితి కృషి

సమితి కార్యాలయం, జూన్ 9: అత్యవసర దళంలో గల 500 మంది భారతీయ సైనికులను ఇజ్రేల్ నుండి సైప్రస్‌కు తరలించటానికి రాజ్యసమితి ఇప్పుడు కృషి చేస్తున్నది.

ఈ విషయమై భారత సైనిక భద్రతకు తాము హామీ భద్రతనిచ్చామని సమితికి తెలియజేసింది. మరి కొద్ది గంటలలో సమితి కార్యదర్శి ఉథాంట్, ప్రధాని ఎషోల్ కోకు సందేశం [illegible]

రాష్ట్రాలకు ఆహార కోటాలలో మార్పులు

సూయజ్ కాల్వ మూత పలితంగా సంభవమని జగ్‌జీవన్‌రాం వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 9

పశ్చిమాసియాలో యుద్ధం ప్రజ్వరిల్లి అకస్మాత్ పరిణామాలలో సూయజ్ కాల్వ మూత పడుబడి ఆహార పదార్థాల సరఫరాలో కొరత ఏర్పడ్డ కారణంగా ఈ నెల (జూన్)లో రాష్ట్రాలకు కేటాయించే ఆహార కోటాలపై పునఃపరిశీలించాలని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రాం నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు.

అయితే ఉభయతారా యుద్ధ పరిణామం నుండి ఉద్భవించిన పరిస్థితి కారణంగా ఈ నెల కోటాలను పరిస్థితి మరలు కాగలదని ఆశిస్తున్నామని కూడా శ్రీ జగజీవన్‌రాం ప్రకటించారు.

మంత్రులు పరిస్థితులను ప్రభుత్వం ప్రశంసిస్తున్నది.

మంత్రి యిట్లా చెప్పారు. "ఇరువైపులా ఆగిపోయి పోరాటాన్ని ఆపివేసి, సూయజ్ కాల్వ మూతపడి రోజు నాటికి 2.5 లక్షల టన్నుల ఆహార పదార్థాలను తీసుకొని వస్తున్న నౌకలు ఆక్కడికి చేరుకోక పోయివుండవచ్చును. అవి చేరుగా సూయజ్‌కుండా వచ్చి వున్నట్లయితే ఇరాకుకు ఈనెలలోనే పంపవచ్చును. లేదా జూలై దాకా ఆగి పంపవచ్చును చేరలేకపోవచ్చును. ఈ పరిస్థితుల రీత్యా ఆహార స్థితిలో లోటు జూన్ రెండో భాగంలోను, జూలై మొదటి పక్షంలోను దీర్ఘకలవచ్చును." ఈ కారణంగా రాష్ట్రాలకు యిచ్చే కోటాల్లో మార్పులు వుండవచ్చునని మంత్రి వివరించారు.

గుడ్స్‌తో పాసింజర్ఢీ: 49 మందికి గాయాలు

—రుహూ స్టేషన్ వద్ద సంఘటన

బొంబాయి, జూన్ 9: మధ్య రైల్వేలోని ఉల్హాస్‌నది 54 కిలోమీటర్ల జంక్షన్‌లోని రాజీపూర్ రోడ్ స్టేషన్‌వద్ద ఒక పాసింజరు, ఒక గూడ్సు ఢీకొనటంవల్ల 49 మంది గాయపడ్డారు. వీరిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు అధికారులూహించారు తెలిపారు.

మాతేరాన్‌పూర్—రుహూర్ సెక్షనులో రాజీపూర్ స్టేషనులో నిన్న ఒక గూడ్సు ఢీకొందని, అందువల్ల 40 మంది గాయపడ్డారని రైల్వేశాఖ ప్రకటించింది. ఈ ప్రమాదం తర్వాత అందుబాటులో ఉన్నారని, వీరిలో కనుబొరు రైల్వే ఉద్యోగులని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. వీరిలో ఇద్దరికి స్వల్ప గాయాలు తగిలాయి.

ప్రమాదపు పరిస్థితిలో అధికారులు [illegible] ఉన్నారని సమాచారం 12 గంటల [illegible] తెలియలేదు.

[illegible] 12 [illegible] 100 [illegible]

ఇందిరాగాంధీతో కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 8—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటి సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని చర్చలు జరిపారు.

పశ్చిమాసియాలో తాజా పరిణామాలు గురించి, ఆ సమస్యపై భారత వైఖరి గురించి ప్రధాని కాంగ్రెసు అధ్యక్షునికి వివరించారని తెలుస్తున్నది.

జూన్ 23వ తేదీన జరిగే అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశంలో చర్చనీయాంశాలు గూడా వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

బాకీ, జూన్ 9: ఇరాకు సైన్యాలు [illegible] పోరాటాలు [illegible] [illegible] 14 [illegible]

జూన్ 23 వరకు రాజ్యసభ

న్యూఢిల్లీ, జూన్ 9: రాజ్యసభ [illegible] జూన్ 23వ తేదీవరకు [illegible] న్యూఢిల్లీ, జూన్ 14 [illegible]

డైనమైట్ పేలి ఇద్దరి మృతి

వాగార్జునసాగర్ కాల్వవద్ద దుర్ఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 9—హుజూర్ నగర్ సర్కిలులోని నందిగూడ గ్రామం సమీపంలో నాగార్జునసాగర్ ఎడమకాల్వవద్ద డైనమైట్‌లు పేలిన ఫలితంగా ఇద్దరు మృతి చెందారు. లంబాడి గూడెం రక్తంకారే గాయాలు అయినవి. ఈ దుర్ఘటన గత బుధవారం జరిగింది.

ఈ దుర్ఘటన నేడిక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు.

తేయాకుపై కొత్తగా కిలోకు 4 పైసల సెస్సు

న్యూఢిల్లీ, జూన్ 9

దేశంలో ఉత్పత్తి అయిన తేయాకుపై కిలోగ్రాముకు 4 పైసలు చొప్పున కొత్తగా శిస్తు విధించారు.

తేయాకు సంస్థ నిధులను పెంపుచేయటం కోసం ఈ సెస్సును విధించారు. తేయాకుపై వార్షికాలు డ్యూటీలోబాటే ఈ సెస్సును వసూలు చేస్తారు.

ప్రస్తుతం తేయాకు ఎగుమతులపై కిలోగ్రాముకు 4.4 పైసల చొప్పున విధిస్తున్న సెస్సుకంటే తేయాకు సంస్థకు నిధులు సమకూర్చేవారు.

తేయాకుపై విధించిన అత్యధికస్థాయి సుంకం దేశం లోకుండలో ప్రకటించారు. కిలోగ్రాముకు 8.8 పైసలమేరకు సెస్సు పెంచబడినది ప్రభుత్వానికి లభించాలి వుంటుంది.

పెరిగిన సుంకం వెంటనే అమలులోకి వస్తుంది.

దేశంలో ఉత్పత్తి అయిన అన్ని రకాల తేయాకుపై సెస్సు విధిస్తున్నట్లు పార్లమెంటు కార్యదర్శి ప్రకటించింది.

———:o:———

ఇజ్రయేల్ దురాక్రమణ

రాజ్యసభలో రభస

న్యూఢిల్లీ, జూన్ 9: "అక్యారబ్ దేశాలపైన ఇజ్రేయిల్ దురాక్రమణను 1956లో పోలిస్తూ ఇజ్రేయిల్ దురాక్రమణ రీతిని" ఉద్దేశించి స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ టయూకాయ్‌మాకేలో నేడు రాజ్యసభలో చెప్పారు. అంత రభస జరిగింది. విదేశాంగ మంత్రి, రక్షణ మంత్రి నిర్ఘాంతపోయినట్లుగా ప్రకటించడంపట్ల ఆక్షేపణను తెలిపి చేశారు.

భారతీయుడు అంటూ పార్లమెంటు సభ్యుడు ఈ విధంగా చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందని శ్రీ చాగ్లా అన్నారు.

విజయవాడ ఉష్ణోగ్రత

విజయవాడ జూన్ 9

నేటి అత్యధిక ఉష్ణోగ్రత 119 డిగ్రీలు వున్నది.

జూన్ 10 నాటికి గాజా రంగం భారత్ దళం తరలింపు పూర్తి

చాగ్లా ప్రకటన: మృతుల సంఖ్య 11 మందికి పెరిగినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 9

గాజా రంగంలో నిస్సహాయంగా చిక్కుపడిన భారతీయ దళాలను సమితి శాంతి దళాల తరలింపు జూన్ 10వ తేదీ నాటికి పూర్తి కాగలదని భారత్‌కు సమితి ప్రధాన కార్యాలయం తెలియజేసినట్లు విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

[illegible] అందిన సమాచారాన్నిబట్టి [illegible] లో ఇరు కాల్పులలో గురిపెట్టి వస్తున్న [illegible] మరణించిన వారు పెరిగారు. 11 మంది భారతీయులు మృతిచెందారు. [illegible] 24గురు గాయపడినట్లు, 7 గురు [illegible] తెలియగలదు. శ్రీ చాగ్లా [illegible] పోలీసులతోపాటు అందిన [illegible] ప్రకటించారు.

ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల గుంటూరు

ప్రీ యూనివర్సిటీ మరియు బి. & బి.ఎస్.సి. మొదటి సంవత్సరం తరగతులకు ప్రవేశములు 14-6-67నుండి ప్రారంభమగును. 4-7-67 నుండి క్రమంగా తరగతులు ప్రారంభమగును. బి.ఎ., బి.ఎస్.సి. సీనియర్ తరగతులకు 20-6-67 నుండి తరగతులు ప్రారంభమగును.

ప్రవేశములకు దరఖాస్తు ఫారము, ప్రస్పెక్టస్‌ను మనియార్డరుద్వారా లేక పోస్టల్ ఆర్డరుద్వారా రిజిస్ట్రేషన్ ఫీజు నిమిత్తము 3 రూ.లు ప్రిన్సిపాల్ (హైదరాబాదు మాత్రమే వారి స్వంత పేరుకురాదు.) వారికి పంపవలెను. వారికి పంపవలెను. పుస్తకములు సరఫరా చేయబడును.

(సం.) జె. పాలసే,
ప్రిన్సిపాల్.

కావలయును

ఎ.ఆర్. హెచ్. టి. మ్యాథ్స్, చిల్లపల్లి ఈ క్రింది ఉద్యోగములకు అర్హులు, వయసు పట్టా వివరములతో దరఖాస్తులు 20-6-1967తేదీలోగాకరస్పాండెంటుకు చేరవలెను. దరఖాస్తు కాపీ నాకదానిని కృష్ణా జిల్లా డి.ఇ.ఒ. గారికి పంపవలెను.

1. ఎం.ఎ., బి.ఇడి. (ఇంగ్లీషు)
2. ఎం.ఎస్.సి.,లేకఎం.ఎస్సి., బి.ఇడి (లెక్కలు)
3. ఎం.ఎ.,బి.ఇడి షార్ట్ సర్టిఫికేట్ కోర్సులో ఎం.ఎ., బి.ఇడి లేక బి.ఎ. బి.ఇడి (సైన్సు)
4. బి.టి.బి.ఇడి (సోషల్‌స్టడీస్)
5. గ్రేడు ii పండిట్ (తెలుగు)
6. గ్రేడు ii పండిట్ (హిందీ)

ప్రకటన

తెలిసినట్టుంతలాకా బుచ్చంపేట గ్రామం మన్యపురట్ల శివారు శ్రీ ఎత్తనారాయణ స్వామి అప్పనరం దేవస్థానంవారి అనుభవంలో ఉన్న భూముల వివరములు :

	విస్తీర్ణము	విస్తీర్ణము
	1—04	
	2—28	
	1—46	
		0—98
	4—78	0—98

పంటలను 5 సంవత్సరములు సరఫరా కౌలు హక్కును బుచ్చంపేట మన్యపురట్ల అగ్రహారమందు 57సె.4గింటలకు బహిరంగముగా వేయబడును. వేలంచేయువారు ధరావతు మొత్తం 100 (నూరు రూపాయలు) కట్టి పాడవలెను.

పి. భంజయరావు,
మేనేజరు.

పురం మునిసిపాలిటీ

ప్రకటన

[illegible] మున్సిపాలిటీ పట్టణంయొక్క [illegible] నమునరించి ఈ క్రింది నోటీసు [illegible] చేయబడినది.

[illegible]—5—1967 తేది నెం. 24 రు [illegible] తీర్మానములో పిఠాపురం మున్సిపాలిటీ పిఠాపురం మునిసిపాలిటీ [illegible] ఉన్న అమ్మకంపైని కైటింగ్ [illegible]—10—1967తేది నుండి ఈ [illegible] చిన ప్రకారము విధించుటకు [illegible] పిఠాపురం మున్సిపల్ వీరియూ [illegible] అర్హ వంతర్పరమునకు సాలునరి అద్దె [illegible]పైని విధించుచున్న కైటింగు పన్ను: [illegible]0కి.....రు. 2-50.

[illegible]—10—1967తేది నుండి పిఠాపురం [illegible]పల్ వీరియాలో ప్రతి అర్హ సంవత్సర [illegible]కు సాలునరి అద్దె విలువపైని విధించ [illegible] కైటింగు పన్ను :—

[illegible]0కి.....రు. 5-00.

[illegible]టింగు పన్నునుపై చూపబడిన మార్పు [illegible]టు ప్రకారము విధించుటలో ఎవ్వరి [illegible] ఆక్షేపణలు ఉన్న ఎడల అట్టివి [illegible] కట్ట ప్రచురణ తేదీనుండి నెలరోజులలోపల [illegible]రం మున్సిపల్ సెక్రటరీవారికి లిఖిత పూర్వకంగా దాఖలుచేయవలెను. సూచనలో [illegible]యని ఆక్షేపణలు విచారించబడవు.

వి. వి. వెంకటసుబ్బయ్య, బి.ఎ.
పిఠాపురం, } సెక్రటరీ,
[illegible]—6—67 } పిఠాపురం మున్సిపాలిటీ.

వి.ఎస్.ఆర్.కళాశాల, తెనాలి

16—6—67వ పునః ప్రారంభమగు వి.ఎస్.ఆర్.మరియు బి.ఎ. బి.ఎస్.,బి. కామ్ డిగ్రీ తరగతులు ఆంధ్రా యూనివర్సిటీ పరీక్షలకు వివిధ కోర్సులు ప్రముఖ గ్రూపులలో విద్యాబోధన సరఫరాచేయబడును. పరిమిత సంఖ్యలో పురుష విద్యార్థులకు మాత్రమే హాస్టల్ వసతి కలదు. దరఖాస్తు ఫారము (ప్రస్పెక్టస్ [illegible]) [illegible] రు. వంతున (మనియార్డరు [illegible] 50 పై) చెల్లించి పొందవలెను.

కావలయును

ఈ క్రింది సబ్జెక్టులలో అర్హులగు అధ్యాపకులుండి లెక్చరర్లు, ట్యూటర్లు/మినిస్టీరియల్ ఉద్యోగులకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఇంగ్లీషు, లెక్కలు,సివిక్సు, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, కామర్సు, దరఖాస్తులు ప్రిన్సిపాల్‌కు 24—6—67 లోగా చేరవలెను. అవసరమైన ఎడల అభ్యర్థుల స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూకు పిలువబడుదురు. దరఖాస్తు ఫారము కవరు, లగ్గర యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కి రిజిస్టరు పోస్టు ఆక్నాలెడ్జిమెంట్ ద్వారా పంపవలెను.

ప్రిన్సిపాల్ ఇన్‌ఛార్జి,

MACHINERY & TOOLS

Foundry heetmetal Cement Products Machineries, Cupola furnaces; Blowers; Tumbling barrels. Sandmills Mechanical chargers Ladles Plate-Benders Pressbrakes Pipebenders, Overhead Cranes. Rolling shutter machines, Hydraulics Presses. Shearing Punching machines. Cement Pipes, Prestressed Concrete poles, Flooring tile plants. Prakash Fabricators Kolhapur.

కావలెను

"ఛతమా హైస్కూలు, పోరుమామిళ్లకు Cuddapah [Dt] ఒక తెలుగు లేడీ పండిట్ గ్రేడ్ II మరియు ఒక P E T. గ్రేడ్II వెంటనే కావలెను. దరఖాస్తులు జూన్ 67, 20వ తారీఖులోగా హైస్కూలు కరస్పాండెంట్ గారికి పంపవలెను. కరస్పాండెంట్.

వ్యాపారము

వెలకు రు.100/— నుండి రు.500/— వరకు తమ విరామకాలంలో పనిచేసి సంపాదించుకొనగోరు పార్ట్‌టైమ్ పనివారలు కావలెను. రిలిన్ సూటింగు మరియు వర్స్టింగులుఉచిత కొంపల్లుకువాయుడి. Angoora Shawls, P. B. No. 80, Ludhiana

దంతులూరి వారాయణరాజు కాలేజీలు, భీమవరం

పగలు, మరియు సాయంత్రము కోర్సులు కాలేజీలు, 26 జూన్ 1967 తేది సోమవారము, మరల ప్రారంభింపబడును. ఈ కాలేజీలయందు ప్రీ యూనివర్సిటీ మరియు డిగ్రీ కోర్సులు బోధింపబడును. కోర్సుల వివరములు ప్రస్పెక్టస్‌నందు గలవు. ఈ ప్రస్పెక్టస్ కాపీని 25 పైసలు రొకము పంపించగాని లేక సంతి ఆర్డరు, తగిన స్టాంపులు పంపిన 9" × 4" సైజు కవరు, మరియు 25 పైసల స్టాంపులు పంపించగాని పంపివచ్చును.

డి.వి. సోమయాజి, ప్రిన్సిపాల్—ఇన్-చార్జి.

ఆరూరు గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

చిత్తూరుజిల్లా పిచ్చాటూరు బ్లాకులో చేరిన ఆరూరు గ్రామపంచాయితీలో రు. 5000 స్టిపేటుగుగ రీడింగు రూపు నిర్మాణమునకు 27—6—67 తేది సాయంత్రం 5 గంటల వరకు పాత ఆరూరు స్కూలులో సర్పంచి వారిచేతగాని వారి అధికారముపొందినవారిచేతగాని సీలు టెండర్లు తీసుకొనబడును. డిపాజిట్టు రు. 250లు వెళ్లించి రశీదు టెండరులో జతపరచవలెను. డిపాజిట్టులేని టెండర్లు అంగీకరించబడవు. అదేరోజున సాయంత్రం 5—10 గంటలకు టెండర్లు పరిశీలించబడును. ఇతర విషయములు అక్కడ తెలుసుకొనవచ్చును.

ఎస్. సుందర రామరాజు,
సర్పంచి.

విశాఖపటణం పోర్ ట్రస్ట్

టెండరు నోటీసు

'పడుమటి ముడి ఖనిజము బొట్టుఎర్రనున్న పస్తుతపు వాటర్ బర్నుండ్ మెకదం పర్వీస్ రోడ్డుకు నల్లకప్పు వేయు పనికి' అనుభవంగల పబ్లిక్ వర్క్సర్లనుండి నిర్ణీతఫారములో సీలుచేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్టం పోర్టుట్రస్ట్‌వారిచే 29—6—67 తేది మ. 3 గంటల వరకు అందకొనబడి, అదేరోజు మ. 3—05 గంటలకు టెండరు కమిటి వారిచే హాజరయిన టెండరర్ల సమక్షమున తెరవబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు టెండరు సెట్టు ఒకటికి రు. 2 (రెండు రూపాయలు మాత్రం) చలాన పైన్సాన్సియల్ అడ్వయిజరు & చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు, విశాఖపట్టం పోర్టుట్రస్టీ వారికి ఆఫీసు పనిచేయు దినములలో ఏనాటైనా లోపింగా చెల్లించి పొందిన రశీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టుట్రస్టీవారికి దరఖాస్తుతోపాటు జతపరచి పంపి, పొందవచ్చును.

టెండరు ఫారములు వగైరా పోస్టుద్వారా కావలసినవారు బుక్కింగు సెట్టుకు రు. 2 (రెండు రూపాయలు మాత్రం) పోస్టింగు మరియు పోస్టు ఖర్చులకుగాను అదనముగా చెల్లించవలెను.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

గణపవరము పంచాయతీ సమితి

టెండరు నోటీసు

గణపవరము పంచాయితీ సమితి, పశ్చిమగోదావరి జిల్లా, తెలుగు మోడలు, కుట్టు మిషనులు సప్లయిచేయుటకు సీలుచేసిన టెండర్లు తేది. 19—6—67 గణపవరము పంచాయితీ కార్యాలయములో బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరుచే తీసుకొనబడును.

టెండరు దాఖలా చేయువారు రు. 250 చలానాతో గణపవరము సమితి పండ్రుకు చెల్లించవలెను. అట్లు చెల్లించిన రసీదు టెండర్లతో టెండర్లు ఆమోదింపబడవు. టెండర్లు అదేరోజున, టెండర్లు దాఖలుచేసిన వారి సమక్షంలో తెరవబడును. కారణము తెలియ పరుచకుండానే టెండర్లు నిరాకరించు అధికారం పైకు డెవలప్‌మెంటులో సరిగా కలిగియుండురు.

వివరములు

1. కుట్టు మిషనులు తెలుగు మోడల్ [illegible]
2. మిషన్లు గణపవరము పంచాయితీ సమితి ఆఫీసుకు [illegible] చేయవలెను.

గణపవరము, } కె. కనకయ్య ఆన్డ్
6-5-67 } ప్రమోషన్ ఆఫీసర్.

పరిషత్ సూపర్వైజరు కుడ్యాసన లంచం పుచ్చుకొన్న ఆరోపణ

హైదరాబాద్, జూన్ 8—మహబూబ్ నగర్ జిల్లా పరిషత్‌లో లోగడ సూపర్వైజర్‌గా పని చేసిన శ్రీ ఆర్. వెంకట్రావుకు 67 మే 31వ తేదీన జారీ చేసిన ఉత్తర్వు ననుసరించి సర్వీసునుంచి ప్రభుత్వం తొలగించింది.

షాద్ నగర్ తాలూకా లింగా రెడ్డి గూడాకు చెందిన శ్రీ పి. విఠల్ రెడ్డినుంచి 25 రూపాయలు లంచం పుచ్చుకున్నట్టు అనితి ఆరోపణలను విచారించిన ట్రిబ్యునల్ భావించింది. షాద్ నగర్, జిల్లా పరిషత్ కేంద్ర ప్రాథమిక పాఠశాల శ్రీ విఠల్ రెడ్డి భవనంలో ఉంది. అద్దెకు సంబంధించిన సర్టిఫికెట్‌ను 'రెన్యూల్' చేసే సందర్భంగా ఈ లంచం ఇవ్వడం జరిగింది.

అనితి నిరోధక శాఖ వారు సమకూర్చిన సాక్ష్యంపైనే అధికారిని ట్రిబ్యునల్‌వారు విచారించారు.

కావలెను

పంచాయితీ సమితి కార్యాలయం, శింగనమల, అనంతపురంతాలూకా మరియు జిల్లా. 'ఎ' తరగతి రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్సు నుండిఉద్యోగములకొరకుదరఖాస్తులుకోరుట—శింగనమల పంచాయితీ సమితి ఏరియాలోని సబ్సిడైజ్డ్ రూరల్ ఆయుర్వేద డిస్పెన్సరీలో పనిచేయుటకు ఆయుర్వేదములో 'ఎ' క్లాస్ సర్టిఫికేట్లుగల రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్సునుండి దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తుదారులు వారివారి యోగ్యతా పత్రముల నకలు కాపీలతో జతపరచిన దరఖాస్తులను, ప్రెసిడెంటు, పంచాయితీసమితి, శింగనమల అను చిరునామాకు 15—7—67 తేదీలోగా ఈ ఆఫీసుకు చేరునట్లుగా పంపవలెను. 15—7—67 తేది తర్వాత చేరిన అప్లికేషనులు అంగీకరింపబడవు.

(సం.) జి. వి. క్రిష్ణయ్య,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, శింగనమల.

చేలము అమ్మకము

జనరల్ స్టోర్స్ డిపో, పెరంబూరునందు 15- 6- 67 తేదీన ఉ. 10 గంటలకు, ఇంజనీరింగ్ స్టోర్స్‌డిపో, గోల్డన్‌రాకు నందు 5—7—67 తేదీన ఉ. 10 గంటలకు, జనరల్ స్టోర్స్ డిపో, నాగపట్టణమునందు 10—7—67 తేది ఉ. 10 గంటలకు పనికి రాని ఉక్కు మరియు డబ్బు వ్య. ఐ. ఇనుప పట్టాలు, పాత ఇనుము స్క్రీవరు, స్క్రీంగులు యింకా అనేక రకములైన త్రుప్పుపట్టు పనికిరాని అయిటములు, బాలీ పీపాలు, డ్రమ్ములు, పనికిరానివి తీర్మానింపబడిన టైపురైటర్లు, లోకో బాయిలర్లు, పనికిరాని కాగితము, ఎలెక్ట్రికల్, కొయ్య, అయ్యామినియం, యిత్తడి, స్టెయిన్‌లెస్, ఉక్కు—సీసముబ్యాటరీ తుక్కు వగైరా(రీ—రోలబుల్ టై—బార్లు తుక్కు, ఫిష్‌ప్లేట్లు, ఉక్కు రైలు కమ్ములు వగైరాలు కూడా అమ్మబడును. కానీ యివి సీసలైన రీ—రోలర్స్‌కు మాత్రమే అమ్మబడును) ఇండియా ప్రెసిడెంటు తరపున కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్,దక్షిణ రైల్వే, మద్రాసు—23, వారి ఉత్తర్వుల ప్రకారము మద్రాసు & కంపెనీ, మద్రాసు—1 వారిచే బహిరంగ వేలంలో విక్రయింపబడును. కేటలాగుకొరకై అక్షరములకు వ్రాయగోరదమైనది.

మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, మదనపల్లి, కదిరి & విత్తూరు పిలుపు నమునరించి రాక

మీజబ్బుబట్టినంటికి కవిరాజు పండిట్
దుర్గాదత్త శర్మ
వైద్య వాచస్పతిని సంప్రదించండి

మచిలీపట్నం: 10 జూన్, ఇంద్రభవన్‌హోటల్ ఫోన్ : నెం. 16.
విజయవాడ : 11 జూన్(ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.30) వెల్‌కంహోటల్, మునుపటి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 3286.
గుంటూరు : 12 జూన్, ఉడిపి (కృష్ణ భవన్, స్టేషన్‌రోడ్, ఫోన్ : 181.
ఒంగోలు : 13 జూన్,కొచ్చిన్‌కేఫ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్.
నెల్లూరు : 14 జూన్, శ్రీ కోపులాడ్డి (కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కెదురుగా) ఫోన్ : 376.
తిరుపతి : 15 జూన్, బాలాజీ లాడ్జి.
మదనపల్లి : 16 జూన్, ఆశోక హోటల్.
కదిరి : 17 జూన్ జయరామ్ విలాస్, పోస్టు ఆఫీసురోడ్.
చిత్తూరు : 18 జూన్, శాంతివిహార్, లాడ్జింగ్ హౌస్, హైరోడ్, ఫోన్ నెం. 242.
గమనిక : పైన సంప్రదించు వేళలు తెలియజేయుని స్థలములలో ఉ. 7.30 నుండి సా. 6.00 వరకు సంప్రదించవచ్చును. పిరుక్షణంకూడ ఆలస్యము కాకుండుటకు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమము గుర్తించుకొని వారి గొప్ప వైద్యసలహాను పొందండి.

గుండెజబ్బులు * భగందరము * కీళ్ళనొప్పులు * నరముల దౌర్బల్యము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణశక్తిమాంద్యము * అతి మూత్రము * మూలవ్యాధులు * విషరక్తములు * శ్వేతకుష్ఠు * సంజాయ్యాధులకుసంప్రదించండి.

KALPA PHARMACY.
Navaratna Chowk,
JULLUNDUR CITY.
PUNJAB
KP-NP12-E

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 40 కోట్లు

కేటాయించాలని కేంద్రానికి నిర్వాహక మండలి అభ్యర్థన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 9:

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు యీ ఏడాది, వచ్చే రెండేళ్ళకు రు. 40 కోట్లు కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరటానికి ప్రాజెక్టు నిర్వాహక మండలి ఇవేళ మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతను "ఆనందనిలయం"లో సమావేశమై తీర్మానించింది.

ఈ ప్రాజెక్టుకు, గత ఏడాది కేంద్రం రు 16.50 కోట్లు ఇచ్చింది. ఈ యేడాది బడ్జెటులో రు 8.5 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. మరో 8 వేల కోట్లు రూపాయలు ఈ యేడాదికి కేంద్రం సర్దుబాటు చేయాలనికూడ నిర్వాహక మండలి కోరింది.

ఆరున్నర లక్షల ఎకరాలకు నాగార్జున సాగర్ కాలువల క్రింద, కృష్ణాడెల్టాలో ఆరు లక్షల ఎకరాలకు రెండవ పంటకు నీరునరఫరా చేసే ఎత్తుకు యీ ప్రాజెక్టుదాము నిర్మాణ మయింది.

ఎడమ కాలువ 44 మైళ్ళవరకు పూర్తి అయింది. 70 వేల ఎకరాకు నీరు ఇచ్చే పిల్లకాలువలు కూడా తయారయినవి. 75వ మైలు వరకు పని జరుగు తున్నది. కుడి కాలువ 57వ మైలు దాకా పూర్తి అయినది.

ఈ సమావేశానికి కేంద్రమంత్రి, విద్యుచ్ఛక్తి మండలి సభ్యుడు శ్రీ ఎం. ఎ. రహమాన్, పల్లికు వరుసశాఖ అదనపు కార్యదర్శి శ్రీ జి. ఎ. నరసింహారావు, చీఫ్ ఇంజనీర్లు శ్రీయుతులు శ్రీనివాసరావు, రంగనాథరావు, వాసిరెడ్డి సూర్యానారాయణ, ఆర్థిక కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. అబ్బాసీ హాజరయినారు.

మంజీరా పథకం రైతులకు పరిహారం: మంత్రి విచారణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9—మంజీరా పథకం క్రింద రైతులకు ఇచ్చిన వడ్డీలో సహ సుమారు రు. 50 లక్షల పరిహారం పాకిస్తాను బట్టలేదని వచ్చిన ఆరోపణలను గూర్చి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మొన్న సింగారెడ్డి వెళ్ళి తగు విచారణ జరిపి వచ్చారు.

ఈ విషయమై సౌకర్యంగా విచారణ జరిపి, త్వరలో ఒక నివేదిక పంపవలసిందిగా, ఆయన జిల్లా కలెక్టరును ఆదేశించారు. ఈ పరిహారం క్రింద రు. 2 లక్షలలో ఫుల్ పరిహారం పూర్తి అవుతుందనుకొంటే వడ్డీలో సహా రు. 50 లక్షలవరకు ఎందుకుడేకింది, రైతులకు డబ్బు ముట్టకుండా మధ్యన స్వాహా చేసిన వారెవరో కనుక్కోవలసిందిగా మంత్రి కలెక్టరును ఆదేశించారు. రు. 3.75 కోట్లు అవుతుందనుకొన్న ఈ ప్రాజెక్టు రు. 6.53 కోట్లువరకు కూడ పెంచుతూ టేబిల్సులలో రెండు మూడు సార్లు తిరుగు అంచనాలు చేయవలసి వచ్చిందో తెలుపవలసిందిగా పి. డబ్ల్యు. డి. కార్యదర్శిని మంత్రి కోరారు. మంజీరా పథకం మొదటి దశ 200 లక్షల గ్యాలనుల నీరు జంట నగరాలకు, సమీప్యంగా పారిశ్రామిక వాడలకు పుష్కలీకరింపబడింది. ఇప్పటికి 100 లక్షల గ్యాలనులు సరఫరా చేయగలుగుతుంది. ఫిలాక రెండేళ్లలో, ప్రాజెక్టు పూర్తి అయి, అనుకొన్న ప్రకారం పూర్తిగా సరఫరా చేయటం జరుగుతుంది. అయితే 7స్టర కోట్ల రూపాయలతో మరొక 250 లక్షల గ్యాలనుల నీరు సరఫరాకు రెండవ దశ పథకం తయారు చేయబడినా ఇది ఎంత వరకు పోగలుగుతుందనే విషయం మంత్రిగారు పరిశీలిస్తారో వున్నది. ఈ పథకం క్రింద భారీ విద్యుత్ సరికరుల కర్మాగారం, సిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారం, ఎయిర్ పోర్టు అకాడెమి ప్రాంతాలకు కూడా నీరు సరఫరా అవుతుంది.

మృగశిరా ప్రవేశం ప్రజలకు ఆశాభంగం

విజయవాడ, జూన్ 9 : వర్షాలన్నుండి ఎంతో ఆదుర్దాగా ఎదురు చూస్తున్న పల్లెగుడి ప్రవేశించింది. కాని ఉరుములతో వెలుగులతో బ్రహ్మాండమైన ఆర్భాటంతో ప్రవేశించినదు పూరక రాంచనంగా మాత్రమే ప్రవేశించింది.

మొన్న సాయంకాలం 4 గంటలప్పుడు ఒకటవ అవుగో రెండు చినుకులు పడ్డాయి. ఆ రాత్రి 9వ గంటలకూడా మరి రెండు చినుకులు పడాయి. నిన్న సాయంత్రం 4.30 గంటలకు ఒకట్రెండు చినుకు మాత్రమే పడినది. రాత్రి పట్టుమని ఎనిమిదింటికి చినుకులు పడ్డాయి. అరుంబుయాట పడుకున్న వాళ్లను ఖంగారుపడి తరిమివేశాయి. పడుకున్నవాళ్ళు లేచి ఇంట్లో పోయారో, లేదో, వాన ఆగిపోయింది. గాలి వీగించింది.

నిన్న సాయంకాలం పెందరాడే చల్లబడింది. గాలికూడా చల్లగా వీచింది. ప్రజలు మరీ ఎంత లేటుగా కనిపించారు. కాస్తో ఈ రోజు ఉరుములుగానీ, ఎండ వేడిమిలోపాటు వచ్చి చల్లబుచ్చుకొనాలి.

రోహిణి వర్షాలను అక్రమించుకుంటాయనిపిస్తోంది. మరోవారమాత్రమే వర్షాలు పడవలసి. స్వాతి వానలు మొత్తానికి వర్షాలను ఇస్తాయి. కాస్తోటో ప్రాణాలు నిలుపుకోవడం కార్యమే. ప్రజలు వానలు లేక పంటలు కొంతలు పాడయిపోయినా పరవాలేదు. ఎలాగో ఆ పంటలు పండకపోయినా పోనీలే అని సర్దుకుపోగలరు. పశువులు పస్తులుండి పోతాయి. కాస్తో కూరోపోయిలో మాసాలుగా. వర్షాలుపడితే బతికి బట్టకుంటాయి. కాని ఆ పనులు పస్తుందో !

రాష్ట్రంలో తంతి తపాల వుద్యోగుల కలం సమ్మె

పోస్టుమాస్టర్ జనరల్ జోక్యం ఫలితంగా విరమణ

హైదరాబాద్, జూన్ 8: కర్నూలులోని తపాలాశాఖ సీనియర్ అధికారి ఒకరి మితిమీరిన ప్రవర్తనకు నిరసనగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా తంతితపాలాశాఖ ఉద్యోగులు కలం సమ్మెజరపటం వలన, తంతితపాలా సర్వీసులు స్తంభించి పోయినవి.

తపాలా పంపిణీ చేయటం జరుగలేదు. టెలిగ్రాములు వివిధ కేంద్రాలలో కుప్పతుప్పలుగా పేరుకొనిపోయినై. తపాలా రిజిస్టర్డు ఉత్తరాలు పార్సెలు వుప్పు కోటం కోసం ప్రజలు తపాలా కార్యాలయాల కిటికీల వద్ద గుమికూడ వలసి వచ్చింది. పి. అండ్ టి ఉద్యోగుల నేషనల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిలోను, ఆలిండియా పోస్టుమెన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జవ్వాదాస్‌తోను, పోస్టుమాస్టర్ జనరల్ స్వామినాథన్, చర్చలు జరిపిన ఫలితంగా సాయంకాలం 7 గంటలకు ఆందోళన విరమించ బడింది. ఈ ఉద్యోగుల సంఘాల నాయకులు ప్రత్యేకంగా సంభాషణల నిమిత్తం ఇవేళ ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చారు.

ఆలిండియా పోస్టల్ ఉద్యోగుల యూనియన్ సర్కిల్ కార్యదర్శి శ్రీ జయంత్, పోస్టుమాస్టర్ జనరల్ ఇచ్చిన పండ్లరసం స్వీకరించి నిరాహార దీక్ష విరమించారు.

యూనియన్ నాయకులకు వారి ఇబ్బందుల గురించి పరిశీలించి త్వరగా తొలగించే ఉపాయం చేయగలమని, హామీ ఇచ్చామని, మామూలు విధి నిర్వహణ తక్షణమే ఆరంభం అవుతుందనీ పోస్టుమాస్టరు జనరలు యు. ఎస్. ఐ. కి. తెలియ చేశారు.

—:o:—

శ్రీ శివలెంక శంభుప్రసాద్

హైదరాబాద్, జూన్ 9: ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్ నిన్న సాయంత్రం విమానంలో మద్రాసు నుంచి ఇక్కడకు వచ్చారు.

ఒంగోలువద కారు ప్రమాదాలు

ఇద్దరు మృతి

ఒంగోలు, జూన్ 9 : తిరుపతినుంచి వస్తున్న ఒక పెళ్ళివారి కారుకు ఇటీవల ఇక్కడికి 5 మైళ్ళలోని వల్లూరువద్ద ప్రమాదం సంభవించింది. డ్రయివరు అక్కడికక్కడే మరణించాడు.

ఒంగోలుతాలూకాలోని గుండ్లపల్లివద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నందున ఒక డ్రయివరు మరణించాడు. రెండవ వానికి గాయాలు తగిలాయి. (స్వ.వి.)

—:o:—

క్షయ ఆసుపత్రిలో రోగులకు బిడ్డ్యం సప్లయి లేక ఇబ్బంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు,జూన్ 9—ఇక్కడ ఎర్రగడ్డలోని క్షయ ఆస్పత్రికి విద్యుత్ సరఫరా చేయటంలో విశాల హైదరాబాద్ విద్యుదారుల సహకార సంఘం విఫలం అవటంచేత నిన్న ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారు విద్యుత్ లేకుండా గడపవలసివచ్చింది. అధికారులు, బిల్డ్, కూరగాయలు, మాంసం, సప్లయిచేసినందువల్ల రోగులు సంతృప్తి పొందటం జరిగింది.

రజాకార్ల సేనలపై ఇజ్రేలీ చక్రబంధం

రెండుకవచదళాలు. నాలుగుపదాతిదళాలు చిక్కుపడ్డస్థితి; పలాయనమార్గాలు బంద్

టెల్‌అవీవ్, జూన్ 9:

సినాయ్ ఎడారి పశ్చిమ ప్రాంతంలో ఈజిప్షియన్ కవచ దళాలు రెండు, నాలుగు పదాతి దళాలు చక్రబంధంలో వున్నట్టు ఇజ్రేల్ గత రాత్రి పేర్కొన్నది.

జక్యరాజ్యసమితి యుద్ధవిరమణ తీర్మానాన్ని ఈజిప్టు ఆమోదించినట్టువార్త రాగానే ఈజిప్టు సైనిక దళాలు పారిపోవడానికి అవకాశంకల మార్గాలన్నింటిని మూసివేయడం జరిగిందని ఒక ప్రతినిధి చెప్పారు. యుద్ధంలో మధ్యలోనే ఈజిప్టు సైనికుల సమ్య ఆంచనా వేయడం అసాధ్యమని, అయితే ఎల్‌నాన్ ఎల్‌ధవుడ్ రంగంలో జరిగిన యుద్ధంలో కనీసం 30 టాంకులు ధ్వంసం చేయబడి ఉండవచ్చునని ఒకయన చెప్పారు.

అమెరికా బ్రిటిష్ రాయబారులకు ఇరాక్ ప్రభుత్వం తాఖీదు

బీరూట్, జూన్ 9 : 48 గంటలలో తమ దేశం విడిచి వెళ్లిపోవలసినదిగా అమెరికా, బ్రిటిష్ రాయబారులకు ఇరాకు ప్రభుత్వం గతరాత్రి ఉత్తర్వు చేసిందని బాగ్దాద్ రేడియో నేడు వెల్లడించింది. ఈ చర్యకు సిద్ధంగా వుండాలని బాగ్దాద్ రేడియో తెలిపింది. పశ్చిమాసియా యుద్ధంలో ఇజ్రేలుకు తోడ్పడుతున్నందుకుగాను ఈ రెండు దేశాలతోను గత మంగళవారంనాడు ఇరాకు ప్రభుత్వము దౌత్య సంబంధాలు త్రెంచివేసుకున్నది.

—:o:—

ఉపాధ్యాయుల రిట్రెంచ్‌మెంట్

ఉత్తర్వు ఉపసంహరణ: రాఘవాచారి హర్షం

హైదరాబాద్, జూన్ 9: ప్రాథమిక పాఠశాలల రిట్రెంచ్‌మెంట్ ఉత్తర్వును ఉపసంహరిస్తున్నట్టు విద్యామంత్రి శ్రీ టి. కె. రాఘవులు చేసిన ప్రకటనకు కానీ మండలి సభ్యుడు శ్రీ పి. వి. రాఘవాచారి హర్షం వ్యక్తం చేశారు.

విద్యారంగంలో జరిగిన అభివృద్ధిని పరిగణనలో చేయవలసి ఉంది కాని యిందువల్ల విద్యాకార్యక్రమాల విస్తరణకు ఎలాంటి ఆటంకమూ ఉండబడదన్నారు. సమ్మెయుగ్రాథారమే, సెలవుపై పెంచకాలం గడువులో పాఠశాల నిర్వహణ కార్యక్రమాలను పాత పద్ధతిలో అమలుపరిచే విధం యింత వరకు సాధించ లేదన్నారు.

పశ్చిమాసియాలో పోరాటం సమాప్తి

1 వ పేజీ తరువాయి

లను అనుభవించకుండా నివారించడం—ఇవి రెండూ మండలి ఆదుర్కొంటున్న ప్రధాన సమస్యలని సోవియట్ ప్రతినిధి అన్నారు.

అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డబర్గ్ పాటి తీర్మానం ప్రతిపాదిస్తూ అభివృద్ధిచెందిన వారు పోరువిడమలకు అంగీకరించాలని, తమ తమ సేనల ఉపసంహార విషయంలో తగురీతిలో చర్యలు జరగాలని నొక్కి చెప్పారు. ఈ చర్యలలో మూడవపక్షంగాని, సమితిగాని తోడ్పడాలని ఆయన చెప్పారు.

సేనల ఉపసంహరణకు ఏర్పాట్లు, పారాచూట్ దళమింపజేయడం, ఆ ప్రాంతంలో మనుషులకు న అంతర్జాతీయ హక్కుల పరిరక్షణ,సుస్థిరశాంతి స్థాపన మొదలైన నవాటిపై చర్యలు తీసుకోవాలని గోల్డబర్గ్ కోరారు.

"పాలస్తీనా పెంటనే నిలదొక్కుకోవాలి. సమన్యాయ ఉపసంహరణపై చర్యలు త్వరగా ప్రారంభించాలి. బలప్రయోగ చర్యలు విడనాడాలి. సత్వరమే సాయిగా సుస్థిరశాంతికి చర్యలుగా కొనాలి." అని అమెరికా సూచించాడా తీర్మానంలో పేర్కొనబడింది.

పోరాట విరమణ విషయమై ఉభయులు 24 గంటల వ్యవధిలోపుంటలికి నివేదిక అందజేయాలని కూడా అమెరికాతీర్మానంలో కోరింది.

రష్యా తీర్మానం

ఇజ్రేల్ దళాలను ఉపసంహరించాలని రష్యా కూడా తన తీర్మానంలో కోరింది. ఇజ్రేల్ సేనలు యుద్

ఈజిప్టు పైకి ఈజిప్టు సేన ఎదురుదాడి

యుద్ధ దళాల పురోగమనానికి అడ్డంకి: సినాయ్ యుద్ధంలో క్లిష్ట పరిణామం

టెల్‌అవీవ్, జూన్ 8:

ఈజిప్షియన్ సేనలు టాంకులు, విమానాలతో ఎదురు దెబ్బ కొట్టడం ప్రారంభించటంతో, సినాయ్ ఎడారిలో ఇజ్రేల్ సాగిస్తున్న యుద్ధం నేటికాతి క్లిష్టమైన కొత్త దశకు రుకున్నది.

నూయిజీ కాలువకు పారిపోయేందుకు ఒక మార్గాన్ని తెరచివుంచాలనే ప్రయత్నంలో, కాలువకు 50 మైళ్ళ దూరం లోపున్న నిట్లా కనుమ, బీర్ గఫ్‌గఫా ప్రాంతాలలో ఈజిప్షియన్ సేనలు ఎదురుదాడి జరిపినట్లు ఇజ్రేల్ అధికారులు చెప్పారు.

ఈ ప్రాంతంలో కాలువ దక్షిణ ఇజ్రేలీ పురోగమనాన్ని ఈజిప్టు ఎదురు దాడులు నిరోధించినట్లు కనిపిస్తున్నది

అయితే వెనుకకు తుగ్గలున్న ఈజిప్టు బలగాలను చేదించే ప్రయత్నంతో కేంద్ర కాలువ ప్రాంతంలో ఇజ్రేలీ సేనలు క్యాంగారూ దెనా యుద్ధానికి పురోగమనం సాగిస్తున్నట్లుగా టెల్‌అవీవ్‌లో చెప్పబడుతున్నది.

సినాయ్ ఎడారిలో తాము సాగిస్తున్న ప్రముఖ పురోగమనాన్ని ఈజిప్షియన్లు నాపు ప్రయత్నంకన్నా ఎక్కువగా విరోధిస్తున్నట్లు ఇజ్రేలీలు చెప్పుటలు యిదే మొదటిసారి. ఈ తెనుఖ దాడిలో సుమారు 250 ఈజిప్షియన్ టాంకులను ధ్వంసం చేసినట్లు ఇజ్రేల్ ప్రకటించివుంది.

మధ్యధరా తీరం వెంట నూయిజ కాలువ వైపు పురోగమించడానికి ప్రయత్నించిన ఇజ్రేలీ కవచదళాన్ని తమ కవచదళం ధ్వంసం చేసినట్లు, ఈప్రకటన జరిగిన సందర్భంలోనే ఈజిప్ట్ కూడా ప్రకటించివుంది.

రాత్రిళ్లలో దుర్దాంపాగించే ఈజిప్షియన్ సైటర్ విమానాలు ఇజ్రేలీ టాంకులకు భారీగా నష్టం కలిగించినట్లు, గత 48 గంటల కాలంలో సినాయ్, షర్మ్‌ఎల్ షేకు నూయిజ ప్రాంతాలలో 45 ఇజ్రేలీ విమానాలను కూల్చి వేసినట్లు తెలియజేసినట్లున్నది.

గత సోమవారం నాడు అరబ్ వైమానిక స్థావరాలపై మొదటగా జరిగిన దాడిలో ఈజిప్టు వైమానిక దళాన్ని పూర్తిగా తుడిచిపెట్టినట్లు ఇజ్రేల్ ప్రకటించింది. ఈజిప్టు వైమానిక బలాన్ని పటిష్ట పరిచేందుకు అల్జీరియానుంచి విమానాలపై తరలించబడిన కొత్తగా వచ్చినవి కైరోలోని అధికార వార్తాసంస్థకు అలీఅబ్రాం ప్రకటించింది.

ఈజిప్షియన్ దళాలు నూయిజ కాలువను దాటి పారిపోయే ప్రయత్నంలో నేడు పశ్చిమ సినాయ్‌లో ఇజ్రేలీ సేనలను తెగించి గట్టిగా ఎదుర్కొన్నాయని ఇజ్రేల్ ప్రతినిధి ప్రకటించారు.

బ్రిటిష్ కళ్ళలాన్ని రూపుమాపండి

దక్షిణ అరేబియా ప్రజలకు ఎమెన్ అధ్యక్షుని ఉద్బోధ

ఏడెన్, జూన్ 8—దక్షిణ అరేబియాలోని బ్రిటిష్ దళాలైన, స్థావరాలైన దాడి చేయవలసిందని, ఎమెన్ అధ్యక్షుడు అబ్దుల్లా అల్‌సలాల్ నేడు దక్షిణ అరేబియా ప్రజలకు వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశారు.

సనా రేడియోలో ప్రసంగిస్తూ, బ్రిటిష్ సేనలు, స్థావరాలు కనిపించిన ప్రతి అంగుళం ప్రాంతానికి నిప్పుపెట్టవలసిందిగా ఆయన ప్రజలను కోరారు.

అరబ్ జాతిపై త్రైపాక్షిక దాడికి అమెరికా, ఇజ్రేల్‌లలో బ్రిటన్ చేతులు కలిపిందని చెబుతూ, మీ భూభాగంనుంచి బ్రిటిష్ కళ్ళలాన్ని తొలగించండి' అయన చెప్పారు.

ఎమెన్ సైనిక దళాలు యుద్ధ రంగానికి బయలుదేరి వెళ్లినవని ఉప ప్రధాని అబ్దుల్లా అల్‌గుశి లాన్ చెప్పినట్లు కూడా సనా రేడియో ప్రకటించింది. ఎమెన్ అంతటా పలంటిక్ శిక్షణా కేంద్రాలు కూడా తెరవబడినవని ఆయన తెలిపారు.

మధిర ప్రాంతంలో అగ్నిప్రమాదాలు

ఎండదెబ్బకు ఆర్గురి దుర్మరణం

మధిర, జూన్ 7 : మధిర మండలంలోని తెండుకూరు గ్రామంలో మొన్న అగ్నిప్రమాదం సంభవించి పాటశాల పూర్తిగా దగ్ధమైపోయింది. ప్రక్కనవున్న రెండు పూరిండ్లు కూడా కాలిపోయాయి. పాటశాలలోని రికార్డులు పరికరాలు మంటలో అయినాయి. పాటశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. రాధాకృష్ణమూర్తి, పంచాయితీ అధ్యక్షుడు శ్రీ వి. ప్రభాకర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీ కె. కోటేశ్వరరావు ప్రభృతులు అగ్నిప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని సందర్శించారు. ఆస్తినష్టం రూ. 15వేలవరకు వుంటుందనుకొంటున్నారు.

పాలడుగు గ్రామంలో మరొక అగ్నిప్రమాదం సంభవించి ఒక పూరిపాక తగులబడడంతో రెండువేల రూపాయల నష్టం జరిగింది.

మధిర ప్రాంతంలో వడదెబ్బతగిలి ఇద్దరు స్త్రీలు, పల్లగుర పిల్లలు మరణించారు.

మధిరలో నీటికొరతను నివారించడానికి రెంటచే తాలుకాలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ శ్రీ విశ్వనాథుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇజ్రేల్‌పై ప్రతీకారం

రష్యాకు అరబ్ రాజ్యాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 8: ఇజ్రేల్‌పై ప్రతీకార చర్యలు తీసుకోవలసిందిగా అరబ్ రాజ్యాల రాయబారులు సోవియట్ ప్రభుత్వాన్ని కోరినట్లు నేడు ఇక్కడి అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ రాయబారులు, సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ వ్లాడిమిర్ సెమ్యోనోవ్‌ను కలుసుకున్నారు.

అమెరికా నౌకపై పొరపాటున ఇజ్రేల్ దాడి

నలుగురు నావికుల మృతి

వాషింగ్టన్, జూన్ 8— వీయత్నాం యుద్ధాన్నికి 15 మైళ్ళ ఉత్తరంగా ఒక అమెరికన్ యుద్ధ నౌకపై ఇజ్రేల్ పొరపాటున జరిపిన దాడి ఫలితంగా నలుగురు అమెరికన్ నావికులు మరణించారని, 53 మంది గాయపడ్డారని రక్షణ శాఖ నేడు ప్రకటించింది.

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్ వల్ల ఆరోగ్యము కలుగును

ఫోస్‌ఫోమిన్ అంటే చిన్నగల ఆకుపచ్చ విటమిన్ టానిక్. ఫోస్‌ఫోమిన్ బి కాంప్లెక్స్ మరియు అనేక గ్లాసులపరో ఫాస్ఫేట్లు గలవు. వాటివలన మీ కుటుంబము దారుఢ్యముగా, సరదాగా, ఆరోగ్యముగా వుంటుంది. ఇంట్లో ఫోస్‌ఫోమిన్ ఉంచండి. దానితో ఆలసట, ఆయాసము ఇక ఎంత మాత్రమూ వుండవు. ఫోస్‌ఫోమిన్ శక్తి నిచ్చును. ఆకలిని అధికము చేయును. సహన శక్తిని పెంపొందించును. మరియు శరీరము యొక్క లోగల విషాదక శక్తిని నిర్మూలన చేయును. కుటుంబములో అంతా ఆరోగ్యముగా, వుండడానికి రోజూ ఫోస్‌ఫోమిన్

SQUIBB® TTT®

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్, ఇన్కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు దీన్ని వారి అనుమతితో ఉపయోగించడం కలకత్తా ప్రింటింగ్ ప్రెస్‌లో జరిగింది.

SARABHAI CHEMICALS

Shilal SC 681 Tel

ఎల్ అరిష్ సమీపాన ఈజిప్టు ఇజ్రేల్ మధ్య భీషణ పోరాటం

దీర్ఘకాలిక యుద్ధానికి అరబ్ రాజ్యాల సన్నాహం: రష్యా రాయబారితో నాసర్ చర్చ

కయిరో, జూన్ 8 :

అరబ్ ఇజ్రేలీ యుద్ధంలో తాడోపేడో తేల్చగల పోరు నేడు సినాయ్‌లోని ఎల్ అరిష్‌కు నైఋతి దిశగా అరబ్ రిపబ్లిక్, ఇజ్రేల్ దళాల మధ్య జరిగిందని అధికార వర్గాలవారు నేటి రాత్రి ప్రకటించారు.

ఇజ్రేల్ దళాలు నూయిజ కాలువను దాటి పారిపోయే ప్రయత్నంలో నేడు పశ్చిమ సినాయ్‌లో ఇజ్రేలీ సేనలను తెగించి గట్టిగా ఎదుర్కొన్నాయని ఇజ్రేల్ ప్రతినిధి ప్రకటించారు.

ఈజిప్షియన్ దళాలు నూయిజ కాలువను దాటి పారిపోయే ప్రయత్నంలో నేడు పశ్చిమ సినాయ్‌లో ఇజ్రేలీ సేనలను తెగించి గట్టిగా ఎదుర్కొన్నాయని ఇజ్రేల్ ప్రతినిధి ప్రకటించారు.

ఈజిప్షియన్ సేనలు టాంకులు, విమానాలతో ఎదురు దెబ్బ కొట్టడం ప్రారంభించటంతో, సినాయ్ ఎడారిలో ఇజ్రేల్ సాగిస్తున్న యుద్ధం నేటికాతి క్లిష్టమైన కొత్త దశకు రుకున్నది.

నూయిజీ కాలువకు పారిపోయేందుకు ఒక మార్గాన్ని తెరచివుంచాలనే ప్రయత్నంలో, కాలువకు 50 మైళ్ళ దూరం లోపున్న నిట్లా కనుమ, బీర్ గఫ్‌గఫా ప్రాంతాలలో ఈజిప్షియన్ సేనలు ఎదురుదాడి జరిపినట్లు ఇజ్రేల్ అధికారులు చెప్పారు.

ఈ ప్రాంతంలో కాలువ దక్షిణ ఇజ్రేలీ పురోగమనాన్ని ఈజిప్టు ఎదురు దాడులు నిరోధించినట్లు కనిపిస్తున్నది

అయితే వెనుకకు తుగ్గలున్న ఈజిప్టు బలగాలను చేదించే ప్రయత్నంతో కేంద్ర కాలువ ప్రాంతంలో ఇజ్రేలీ సేనలు క్యాంగారూ దెనా యుద్ధానికి పురోగమనం సాగిస్తున్నట్లుగా టెల్‌అవీవ్‌లో చెప్పబడుతున్నది.

సినాయ్ ఎడారిలో తాము సాగిస్తున్న ప్రముఖ పురోగమనాన్ని ఈజిప్షియన్లు నాపు ప్రయత్నంకన్నా ఎక్కువగా విరోధిస్తున్నట్లు ఇజ్రేలీలు చెప్పుటలు యిదే మొదటిసారి. ఈ తెనుఖ దాడిలో సుమారు 250 ఈజిప్షియన్ టాంకులను ధ్వంసం చేసినట్లు ఇజ్రేల్ ప్రకటించివుంది.

మధ్యధరా తీరం వెంట నూయిజ కాలువ వైపు పురోగమించడానికి ప్రయత్నించిన ఇజ్రేలీ కవచదళాన్ని తమ కవచదళం ధ్వంసం చేసినట్లు, ఈప్రకటన జరిగిన సందర్భంలోనే ఈజిప్ట్ కూడా ప్రకటించివుంది.

రాత్రిళ్లలో దుర్దాంపాగించే ఈజిప్షియన్ సైటర్ విమానాలు ఇజ్రేలీ టాంకులకు భారీగా నష్టం కలిగించినట్లు, గత 48 గంటల కాలంలో సినాయ్, షర్మ్‌ఎల్ షేకు నూయిజ ప్రాంతాలలో 45 ఇజ్రేలీ విమానాలను కూల్చి వేసినట్లు తెలియజేసినట్లున్నది.

గత సోమవారం నాడు అరబ్ వైమానిక స్థావరాలపై మొదటగా జరిగిన దాడిలో ఈజిప్టు వైమానిక దళాన్ని పూర్తిగా తుడిచిపెట్టినట్లు ఇజ్రేల్ ప్రకటించింది. ఈజిప్టు వైమానిక బలాన్ని పటిష్ట పరిచేందుకు అల్జీరియానుంచి విమానాలపై తరలించబడిన కొత్తగా వచ్చినవి కైరోలోని అధికార వార్తాసంస్థకు అలీఅబ్రాం ప్రకటించింది.

ఈజిప్షియన్ దళాలు నూయిజ కాలువను దాటి పారిపోయే ప్రయత్నంలో నేడు పశ్చిమ సినాయ్‌లో ఇజ్రేలీ సేనలను తెగించి గట్టిగా ఎదుర్కొన్నాయని ఇజ్రేల్ ప్రతినిధి ప్రకటించారు.

గాజాలోని భారతీయ సేనలు

సైప్రస్‌కు తరలింపు

న్యూఢిల్లీ, జూన్ 8 : పశ్చిమాసియాలో ప్రస్తుత యుద్ధ ప్రారంభానికి ముందు గాజాలో ఉన్న ఐక్యరాజ్యసమితి దళంలోని భారతీయ సేనలను విమానంద్వారా పంపించి వేయడమైందని భారతప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కార్యాలయంవారు తిరస్కరించారని నేడిక్కడ తెలియజేయబడింది.

మే 29వ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంనుంచి విదేశాంగమంత్రిత్వశాఖకు అందిన ఒక లేఖలో భారత ప్రతిపాదనను అభ్యర్థం వ్యక్తం చేయబడిందని, 3400 మంది సమితి సైనికుల తరలింపుకు సమితి విజ్ఞప్తించిన కార్యక్రమం యుద్ధవిధిగా అమలు జరుగుతుందని అందులో తెలిపిందని తెలియవచ్చింది.

మధ్యధరా సముద్రంలో ఉన్న గ్రీకు నౌకను గాజాలో వెళ్లి అక్కడకల భారతీయ సైనిక సిబ్బందిని సైప్రస్ తరలించవలసిందిగా కోరడం జరుగుతున్నదని, సైప్రస్‌నుంచి భారతీయ సేనలు స్వదేశానికి పంపబడగలవని ఇక్కడకు అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

గాజాలోని భారతీయ సైన్యం, సమితి పంపిన ఇతర దళాల భద్రతకు పోలీ ఇన్వ పలసిందని, వారిని తరలించడంలో లోపుడ పలసిందని ఇజ్రేల్ అధ్యక్షుని కోరుతూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి లకపర్వతానం పంపినట్టు తెలుస్తున్నది. భారతీయ దళంపై ఇజ్రేల్ దాడులు ప్రమాదకరాత్మ జరిగిన పక్షి నూయిజను ఇక్కడ అధికారవర్గాలవారు త్రోసిపుచ్చారు.

కొన్ని పత్రికలకు విశేష సహాయం

ప్రభుత్వ వ్యవస్థకై శ్రీ వి. వి. గిరి సూచన

న్యూఢిల్లీ, జూన్ 7 : దేశంలో కొన్ని వార్తాపత్రికలు లేదా వార్తాసంస్థలు విదేశాల నుంచి సహాయం పొందుతున్నట్లు ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీ కె. కె. షా నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ ఎస్. సి. షా అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, అటువంటి విధానాలను ప్రెస్ కౌన్సిల్ పరిశీలనకు పంపే ప్రశ్న లేదని, ప్రెస్ కౌన్సిల్‌కు ఇతర మార్గాలద్వారా ఏవైనా సమాచారం అందినదీ లేనిదీ ప్రభుత్వానికి తెలియదని చెప్పారు.

యుద్ధ పరిమాణాలు

ఈజిప్టు సమ్మతి

ఇజ్రేల్ కూడా ఒప్పుకోవాలని పరతు

ఐక్యరాజ్య సమితి, జూన్ 8:

యుద్ధం విరమించాలని సూచిస్తూ భద్రతామండలి ఆమోదించిన తీర్మానాన్ని ఇజ్రేల్ ఆమోదించే పరతుపై తాను దానిని ఆమోదించడానికి సిద్ధమైనట్టు అరబ్ రిపబ్లిక్ అంగీకరించిందని నేటి రాత్రి ప్రకటించారు.

తిరిగి ప్రతా మండలి సభ

సైన్యాల ఉపసంహరణపై చర్చ జరగలి

అమెరికా సూచన

ఐక్యరాజ్యసమితి, జూన్ 8— భద్రతా మండలి గురువారం కాలమానం ప్రకారం నేటి పొద్దుగుంకే 6 గంటలకు అమెరికా అభ్యర్థనపై మరొక సమావేశం ఏర్పాటు చేసింది.

పశ్చిమాసియాలో పోరు విరమణ తరంగాలని సూచిస్తూ భద్రత మండలి ఆమోదించిన రెండు తీర్మానాలు నిలబడి నందువల్ల పరిస్థితి తీవ్ర పరిస్థితిని" సరిదిద్దేందుకు మండలి అత్యవసర సమావేశం పిల్చాలని కావాలని అమెరికా కోరింది.

అమెరికా పక్షాన ప్రతినిధి శ్రీ ఆర్థర్ జె. గోల్డ్‌బర్గ్ మండలి అధ్యక్షుడు శ్రీ హోలాబర్ట్‌కు రాసిన ఒక పత్రంలో ఈ విజ్ఞప్తి చేశారు.

పశ్చిమాసియాలో పోరు విరమణ అరగంట తరువాత ప్రతిపాదనను అమెరికా పునరుద్ఘాటిస్తూ, పశ్చిమ ఆసియాలో ఉపసంహరణ చర్యలు చేపట్ట వలసిందిగా మండలి సభ్యులను కోరింది.

ఏడి కవి వీర రాఘవయ్య నిర్యాణ

